పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ

పేషెంట్‌తో మాట్లాడి వైద్య సేవల వివరాలు తెలుసుకుంటున్న డీఎంహెచ్‌ఓ

మద్దిరాల, జనవరి 18: మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌ఓ కోటాచలం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం రికార్డులను పరిశీలించి మండల స్టాక్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై పీహెచ్‌సీ వైద్యాధికారి అమూల్యకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శాశ్వత భవన నిర్మాణ కోసం కేటాయించబడిన స్థలాన్ని తాసీల్దార్ అమీన్ సింగ్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

- **జిల్లా ప్రత్యేకాధికారి భీమ్‌సింగ్**

తిరుమలగిరి, జనవరి 18: మండల కేంద్రం తిరుమలగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ప్రత్యేకాధికారి ఎల్.భీమ్‌సింగ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 90 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేసి ఇంటర్ పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలని అధ్యాపకులకు సూచించారు. కళాశాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని, వచ్చే ఏడాది విద్యార్థుల సంఖ్యను పెంచేలా పనిచేయాలని కోరారు.

చోరీ కేసులో వ్యక్తికి రిమాండ్

కేతేపల్లి, జనవరి 18 : తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీకి పాల్పడిన వ్యక్తిని పట్టుకొని పోలీసులు శనివారం రిమాండ్‌కు పంపారు. పోలీసులు తెలిపిన వివరాలు.. ఇనుపాముల ఆవాస గ్రామమైన రాయపురం గ్రామానికి చెందిన చినబత్తిని లూర్థుమేరి గత నెల 31వ తేదీన ఉదయం 9 గంటల సమయంలో తన ఇంటికి తాళం వేసి విధుల నిమిత్తం స్కూల్‌కు వెళ్లింది. ఈ సమయంలో గుర్తు తెలియని వ్యక్తి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, కొంత నగదును ఎత్తుకెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులకు ఈనెల 8న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం సీతంపల్లి గ్రామానికి చెందిన గంటా రామారావు అనే వ్యక్తి అనుమానాస్పదంగా పట్టుబడ్డాడు. నిందితుడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టగా చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి 13 గ్రాముల బంగారాన్ని రికవరీ చేసి, పీటీ వారెంట్‌పై అరెస్టు చేసి నకిరేకల్ కోర్టులో హాజరు పర్చినట్లు సీఐ పేర్కొన్నారు.

న్యాయసేవా యూనిట్ సభ్యుల నియామకం

హుజూర్‌నగర్, జనవరి 18: జిల్లాస్థాయిలో బాలలు, మానసిక దివ్యాంగులైన బాలల హక్కుల పరిరక్షణ కోసం వేర్వేరుగా రెండు జిల్లాస్థాయి న్యాయసేవా యూనిట్లను నియమిస్తూ శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సింగిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి అధ్యక్షతన పని చేయనున్న ఈ రెండు యూనిట్లలో హుజూర్‌నగర్ న్యాయస్థానాల నుంచి న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, పారాలీగల్ వలంటీర్లు ఖాసీం, అమల, లక్ష్మయ్య, సాయమ్మను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

ఇసుక లారీల పట్టివేత

పట్టుబడిన ఇసుక లారీతో ఎస్ఐ అంతిరెడ్డి, సిబ్బంది

చింతలపాలెం, జనవరి 18: ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నుంచి తెలంగాణ ప్రాంతానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను సిబ్బందితో కలిసి ఎస్ఐ అంతిరెడ్డి పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. జగ్గయ్యపేట నుంచి తెలంగాణలోని మేళ్లచెర్వు, హైదరాబాద్‌కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో దొండపాడు గ్రామ శివారులో శనివారం తెల్లవారుజామున సిబ్బందితో కలిసి ఎస్ఐ అంతిరెడ్డి కాపుకాశారు. రెండు లారీలలో ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నారు. లారీలను స్టేషన్‌కు తరలించి డ్రైవర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శ్మశానవాటికకు స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

చింతలపాలెం, జనవరి 18: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీవాసుల వినతి మేరకు శ్మశానవాటిక ఏర్పాటుకు హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు శనివారం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి'

వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

గరిడేపల్లి, జనవరి 18: నిరుపేదలకు మొదటి విడతలోనే ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం సీపీఐ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు త్రిపురం సుధాకర్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, గోదముల ఈశ్వరాచారి, పంగ సైదులు, కందుల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

I, SAPAVATH SIRISHA, D/o. Sapavath Buchya, R/o. Mangya Thanda, H/o. Komatipally Village, Devarakonda Mandal, Nalgonda Dist. T.S, I have changed my name as NENAVATH SIRISHA, W/o. NENAVATH SURESH (New Name).

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

పూర్తి వివరాలకు: నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	తొలుపులి : 9182777638

పని ప్రదేశాల్లో వేధింపులపై మహిళలు ఫిర్యాదు చేయాలి

- **కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట లీగల్, జనవరి 18: పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గురయ్యే మహిళలు అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయొచ్చని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక, నివారణ పరిష్కార చట్టంపై జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మహిళలు స్వేచ్ఛగా తమ ఉద్యోగ బాధ్యతలను నిర్వహించాలని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులను నిరోధించడానికి, మహిళలు ధైర్యంగా తమ పనులు చేసుకోవడానికి అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ప్రతి శాఖ అధికారి ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో ఉన్న స్థానిక ఫిర్యాదుల కమిటీలో ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు. అనంతరం జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ పి.శ్రీవాణి మాట్లాడుతూ.. వేధింపులకు గురైన మహిళల దరఖాస్తులను 90 రోజుల్లో ఐసీ కమిటీ మెంబర్లు పరిష్కరిస్తారని తెలిపారు. మహిళలకు, దివ్యాంగులకు, పిల్లలకు ఉచిత న్యాయ సేవలు అందించడానికి టోల్ ఫ్రీ నంబర్ 15100ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ నరసింహారావు, ఏసీడీపీఓ రూప, స్థానిక ఫిర్యాదుల కమిటీ చైర్‌పర్సన్ శిరీష, సభ్యులు లత, అనసూయ, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ చైతన్య, జెండర్ స్పెషలిస్టులు రేవతి, వినోద్, తేజస్విని, క్రాంతి, సఖి సిబ్బంది, ఎన్‌జీఓలు, డీఎల్ఎస్ఏ సభ్యులు, మహిళా సమాఖ్య, ఎన్‌జీఓల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి..

సూర్యాపేట: గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. అధికారులు సమన్వయంతో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు, విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించడం జరుగుతుందని, ఆయా శాఖల వారీగా ఈ నెల 21 నాటికి సిబ్బంది పేర్లను అందించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ జనార్ధన్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'పారదర్శకంగా ప్రభుత్వ పథకాల సర్వే'

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెంలో సర్వేను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి శ్రీధర్‌రెడ్డి

పెన్‌పహాడ్, జనవరి 18: అర్హులకే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని జిల్లా సివిల్ సప్లయి డీఎం, మండల ప్రత్యేకాధికారి ప్రసాద్ తెలిపారు. శనివారం మండలంలోని నాగులపాటి అన్నారం, మాచారం గ్రామాల్లో రైతు భరోసా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల సర్వేలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ లాలునాయక్, ఏఎస్ఓ రాధ, జూనియర్ అసిస్టెంట్లు షేక్ ఆజాద్, త్రివేణి, ఏఈఓ శ్రావణి, పంచాయతీ కార్యదర్శులు సతీశ్‌కుమార్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: రైతు భరోసాకు సంబంధించి రెవెన్యూ, వ్యవసాయ అధికారులు శనివారం మండలంలోని సర్వే నిర్వహించారు. సాగు చేయని భూముల వివరాలను సేకరించారు. తాసీల్దార్ ధ్రువకుమార్, మండల వ్యవసాయాధికారి శ్రీధర్, ఆర్ఐలు మంత్రిప్రగడ సీతయ్య, శ్వేత, ఏఈఓలు చంద్రశేఖర్, శిరీష, రైతులు పాల్గొన్నారు.

అర్వపల్లి: మండల ప్రత్యేకాధికారి శ్రీధర్ రెడ్డి శనివారం రామన్నగూడెం, జాజిరెడ్డిగూడెంలో పర్యటించారు. పట్టా, అసైన్డ్ భూములను పరిశీలించారు. తాసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

'కంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి'

కంటి అద్దాలను అందజేస్తున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, ఆర్డీఓ వేణుమాధవ్

సూర్యాపేట టౌన్, జనవరి 18: ఉచిత కంటి వైద్య శిబిరాలను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ సాయి కంటి ఆసుపత్రిలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు డాక్టర్ రమేశ్‌కుమార్, డాక్టర్ సల్వాది భావన విక్రమాదిత్య సాయిరాం, చీదెటి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన బైక్

- **యువకుడు మృతి**

కోదాడ రూరల్, జనవరి 18: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన పట్టణ శివారులోని 65వ నంబర్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన రావి రోహిణిప్రసాద్ (30) శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై హైదరాబాద్‌కు బయలుదేరాడు. మార్గమధ్యంలో కోదాడ పట్టణ శివారులోని ఓ ప్రైవేట్ స్కూల్ సమీపంలో బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీకొట్టింది. తీవ్రగాయాలపాలైన రోహిణిప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందాడు. రోహిణిప్రసాద్ సోదరుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

సుధా బ్యాంక్ ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు


ద్వారం లక్ష్మిని సన్మానిస్తున్న బ్యాంక్ చైర్మన్ మహదేవ్, ఎండీ గణేశ్

సూర్యాపేట టౌన్, జనవరి 18: జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్‌లో సుధా బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం 22వ త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామాయణ పద కోకిల, సంగీత ఆచార్య డాక్టర్ ద్వారం లక్ష్మిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, ఎండీ పెద్దిరెడ్డి గణేశ్, ఆప్త ఫౌండర్ చిమట శ్రీనివాస్, పెద్దిరెడ్డి రాజా, పోనుగోటి నిర్మల, బోనగిరి భాస్కర్, కమ్లేకర్ శంకర్‌లాల్, ఏపూరి శ్రవణ్ కుమార్, సుజాత, తోట శ్యాం, పోపూరి పల్లవి బృందం పాల్గొన్నారు.

'ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి'

హుజూర్‌నగర్ రూరల్, జనవరి 18: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో నిర్వహించిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర, కార్యదర్శి మాడూరి నరసింహాచారి, సభ్యులు గోపరాజు, శాఖ మూరి శేషగిరిరావు, కట్ట కృష్ణరావు, పారుపల్లి శ్రీనివాసులు, పచ్చిపాల లక్ష్మయ్య, బిందు, వెంకటేశ్వర్లు, స్వామి పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలి

- **రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**

సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్

నేరేడుచర్ల, జనవరి 18: ఎన్నికల హామీ మేరకు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అనేక మంది రైతులకు రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. ధనుంజయనాయుడు, రైతు సంఘం మండలాధ్యక్షుడు కత్తి శ్రీనివాస్ రెడ్డి, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న, నాయకులు భరత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు .

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నేరేడుచర్ల, జనవరి 18: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేరేడుచర్ల టౌన్ –2 ఫీడర్ కింద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు చేపడుతున్నందున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం రోడ్డు, పాత నేరేడుచర్ల, కమలానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

'సెమినార్‌ను విజయవంతం చేయాలి'

ఆత్మకూర్.ఎస్, జనవరి 18: పౌర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో నేడు సూర్యాపేటలో నిర్వహించనున్న సెమినార్‌ను విజయవంతం చేయాలని జనసేన సమితి మండలాధ్యక్షుడు జాటో శ్రీను శనివారం ఒక ప్రకటనలో కోరారు. 75 ఏండ్ల భారత రాజ్యాంగం గమ్యం, గమనంపై జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రాండ్ హోటల్‌లో నిర్వహించే సెమినార్‌కు రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సీనియర్ జర్నలిస్ట్ రామచంద్రమూర్తి హాజరవుతున్నట్లు తెలిపారు. మేధావులు, విద్యావంతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సెమినార్‌ను విజయవంతం చేయాలని కోరారు.

7న 'లక్ష డప్పుల' సభ

మఠంపల్లి, జనవరి 18: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించనున్న 'లక్ష డప్పులు – వెయ్యి గొంతుకల' సభను జయప్రదం చేయాలని ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకుడు పడిశాల రఘు కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణను త్వరగా అమలు చేయాలనే డిమాండ్‌తో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంజేఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు, కొమ్ము మహేశ్, పల్లె సుధాకర్, చిలక సైదులు, దేవపంగు మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మునగాల, జనవరి 18: రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి శనివారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తాడువాయికి చెందిన గట్టు ఉపేందర్‌రావు మఠంపల్లి తాసీల్దార్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై తాడువాయికి వెళ్తుండగా మార్గమధ్యంలో మునగాల ఫ్లైఓవర్‌పై ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఉపేందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఉపేందర్‌ను చికిత్స నిమిత్తం కోదాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

తిరుమలగిరిలో..

తిరుమలగిరి: మండల కేంద్రానికి చెందిన బోడ నరసయ్య (47) శుక్రవారం రాత్రి వెలిశాల గ్రామం వద్ద కారు ఢీకొట్టడంతో తీవ్రగాయాల పాలయ్యాడు. తొలుత చికిత్స కోసం సూర్యాపేట ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ కామినేని దవాఖానకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. నరసయ్య భార్య కల్పన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేశ్ తెలిపారు.

కుక్ పోస్టుకు దరఖాస్తులు

శాలిగౌరారం, జనవరి 18 : మండల కేంద్రంలోని కేజీబీవీలో వంట మనిషి(కుక్) పోస్టు ఖాళీగా ఉన్నందున అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ మందుల సైదులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణులై ఉండి 18 నుంచి 45సంవత్సరాల లోపు వయస్సు ఉండాలని సూచించారు. ఈ నెల 20, 21 తేదీల్లో సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తులు ఎస్ఓకు అందించాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలి : ఆర్టీఓ

సూర్యాపేట టౌన్, జనవరి 18: రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆర్టీఓ సురేశ్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రం సూర్యాపేట లోని సుధాకర్ పీవీసీ ఫ్యాక్టరీలో సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాలు నడిపే వ్యక్తితో పాటు పక్కన ఉన్న వ్యక్తి కూడా విధిగా సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనాలు పార్కింగ్ చేసేటప్పుడు ఇతరులకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పీవీసీ ఎండీ మీలా మహదేవ్, ఎంవీఐ జయప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించాలి'

మాట్లాడుతున్న ఎంవీఐ రాజ్‌మహ్మద్

కోదాడ రూరల్, జనవరి 18: వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని రాష్ట్ర వాహన తనిఖీ కేంద్రం ఎంవీఐ ఎస్‌కే.రాజ్‌మహ్మద్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌లో డ్రైవర్లకు, ప్రయాణికులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్సులు, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, మితిమీరిన వేగం ప్రాణాలకు హానికరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

చీదెళ్లలో వైద్య శిబిరం

పెన్‌పహాడ్: గ్రామస్తులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పెన్‌పహాడ్, జనవరి 18: మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో పెన్‌పహాడ్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 30 మంది తెమడ నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవంతి తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి పెన్‌పహాడ్ పీహెచ్‌సీలో ఆరు నెలల పాటు ఉచితంగా వైద్యం అందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది నాజియా, శ్రీశైలం, శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రాజు, ప్రియాంక, ప్రేమ్ కుమార్, లింగాల రాజు, రేణుక, మాధవి, మాధవరెడ్డి, ఆశ వర్కర్లు నీలావతి, నాగమణి, వనజ, లలిత, రాణి, పంచాయతీ కార్యదర్శి రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

యల్లాపురంలో..

పాలకవీడు: మండలంలోని యల్లాపురంలో శనివారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. 50 మందికి పైగా గ్రామస్తులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేసినట్లు మండల వైద్యాధికారి నాగిని తెలిపారు. వైద్య సిబ్బంది విద్య, రాంబాయి, నాగమణి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన జయ పాఠశాల విద్యార్థులు

సూర్యాపేట అర్బన్, జనవరి 18: హైదరాబాద్‌లోని డాక్టర్ ఏఎస్ రావు అవార్డ్స్ కౌన్సిల్ నిర్వహించిన రెండో లెవల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ ఆర్.ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించి మాట్లాడారు. విద్యార్థులు ప్రజ్ఞారెడ్డి, సాయి గోకుల్, ప్రణవి, వెంకటసాయి ప్రణవ్, దినేశ్ మల్లిక్ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళీధర్ పాల్గొన్నారు.

జయ విద్యార్థులు..

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా కేంద